- ఫ్లిప్‌కార్ట్‌లో వెయ్యి మందికి ఉద్వాసన
- ప్రజాస్వామ్యానికి తల్లి భారత్: రాష్ట్రపతి ముర్ము
- అసెంబ్లీలో కేరళ గవర్నర్ 2 నిమిషాల ప్రసంగం
- నిరుటి యాసంగి ధాన్యం వేలానికి నిర్ణయం
- ఇళయరాజా కుమార్తె భవతారిణి కన్నుమూత

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు

NAMASTE TELANGANA




దర్శనం టికెట్లు ఉంటేనే
## వసతి గదులు
టీటీడీ కీలక నిర్ణయం
భక్తుల రద్దీ కొంతమేర తగ్గుతుందని అంచనా › 3


శుక్రవారం FRIDAY 26.1.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 13 ॥ సంచిక (Issue): 231 ॥ వెల (Price) రూ.6.50

శుక్రవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-08. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 1-21 వరకు. నక్షత్రం: పుష్యమి ఉదయం 10-28 వరకు, తదుపరి ఆశ్లేష. వర్జ్యం: రాత్రి 12-38 నుంచి రాత్రి 2-25 వరకు. రాహుకాలం: ఉదయం 11-03 నుంచి పగలు 12-28 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-05 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-51 నుంచి పగలు 1-36 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


www.ntnews.com /ntdailyonline



# వికారాబాద్ అడవులపై రాడార్ పిడుగు!

‘వికారాబాద్ కా హవా.. లాకోఁ మరీజోఁకా దవా’ అని నానుడి. వికారాబాద్ అడవుల గాలి తగిలితే.. ఎలాంటి రోగమైనా మాయమై పోతుందని పెద్దలు చెప్తారు. అనేక ఔషధ మొక్కలకు, అద్భుత ప్రకృతి సంపదకు నిలయమైన వికారాబాద్ అడవులు ఇప్పుడు మాయమవ్వబోతున్నాయి. నేవీ లోఫ్రీకెన్సీ రాడార్ కేంద్రం ఏర్పాటుతో 12 లక్షల చెట్లు మాయమవనున్నాయి. లక్షల పక్షులు అంతర్ధానమవనున్నాయి. ఇక్కడే జన్మించే మూసీ నది కూడా ప్రమాదంలో పడబోతున్నది.

**లోఫ్రీక్వెన్సీ రాడార్ కేంద్రం ఏర్పాటుతో 12 లక్షల చెట్లు నరికివేత.. లక్షల పక్షులు అంతర్ధానం**

**మూసీ నదికీ ఇబ్బందే.. నదీ ప్రవాహం తగ్గే ప్రమాదం.. రేడియేషన్ సమస్యపై స్పష్టత కరువు**





**30 కిలోమీటర్లు** రేడియేషన్ ప్రభావం ఉంటుందంటున్న నిపుణులు

- దామగుండంలో సెంటర్ ఏర్పాటుపై ఆందోళన
- ఇతర దేశాల్లో వీఎల్ఎఫ్ విధానంపై వ్యతిరేకత
- మన దేశంలో మాత్రం ఇదే ముద్దంటున్న పాలకులు
- న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్న సామాన్యులు
- ఎలా న్యాయం దక్కుతుందో తెలియక తికమక
- స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాపమేనని శాపనార్థాలు

(ఒరుగంటి సతీశ్)

హైదరాబాద్, జనవరి 25 (నమస్తే తెలంగాణ): వికారాబాద్ అడవుల్లోనే పుట్టే మూసీ నది ప్రమాదంలో పడబోతున్నది. మూసీకి జలధారలు అందించే దామగుండం అడవులు కనుమరుగు కానున్నాయి. రాడార్ సెంటర్ కోసం ఇక్కడ అక్షరాలా 12 లక్షలకుపైగా వృక్షాలను నరికివేయనున్నారు. అభివృద్ధి పేరుతో రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ సుమారు 30 కిలోమీటర్ల పరిధిలో రోడ్డు వేయబోతున్నారు. ఇలా రోడ్డు వేస్తే › 5వ పేజీలో



› 6

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా
## మహేందర్‌రెడ్డి
- మాజీ పోలీస్ బాస్‌కు సారథ్య బాధ్యతలు
- సభ్యులుగా అనితా రాజేంద్రన్, పాల్వాయి రజిని, యాదయ్య, అమీరుల్లాఖాన్, రామ్మోహన్‌రావు
- ప్రభుత్వ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన గవర్నర్



కోదండరాంరెడ్డి



అమీర్ అలీఖాన్

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా
## కోదండరాం, అమీర్
- ఒకరు ప్రొఫెసర్.. మరొకరు జర్నలిస్ట్ › 6
- ప్రభుత్వ ప్రతిపాదనకు గవర్నర్ ఆమోదం



## ఎంసెట్ ఇక ఎప్‌సెట్
- పేరు మారుస్తూ ఉన్నతవిద్యామండలి ఉత్తర్వులు
- ఇంజినీరింగ్, అగ్రి, ఫార్మసీకి ఉమ్మడి ప్రవేశ పరీక్ష
- ఈ ఏడాది జరిగే 8 ప్రవేశపరీక్షల షెడ్యూల్ విడుదల
- మే 6న ఈసెట్.. 9నుంచి ఈఏపీసెట్, 23న ఎడ్‌సెట్
- జూన్ 3న లాసెట్.. 4, 5 తేదీల్లో ఐసెట్ నిర్వహణ › 8



## అక్రమ ఆస్తులు 300 కోట్ల పైనే
- హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అరెస్టు
- 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు
- 16 ప్రాంతాల్లో 24 గంటలపాటు ఏసీబీ సోదాలు
- తనిఖీల్లో భారీగా నగదు, నగలు స్వాధీనం › 10
- బినామీ పేర్లతో ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ



## బ్యాంకుల్లో కరెన్సీ కటకట
- 3.5 లక్షల కోట్ల లిక్విడిటీ లోటుతో సతమతం
- జీఎస్టీ, అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లింపులతో తరుగుదల
- రంగంలోకి దిగిన రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
- నగదు చెలామణి కోసం వ్యవస్థలోకి అదనంగా రూ.2.5 లక్షల కోట్లు ప్రవేశపెట్టనున్న ఆర్బీఐ › 11



## మరో ఆటోడ్రైవర్ బలవన్మరణం
- మహాలక్ష్మి’ పథకంతో తగ్గిన గిరాకీ
- కిస్తీల కోసం ఫైనాన్స్ సంస్థ వేధింపులు
- పురుగుల మందు తాగిన ఉపేందర్
- 50 రోజుల్లో 10మంది ఆత్మహత్య › 8

### 15న ఆటోల బంద్
ఆటో కార్మిక సంఘాల పిలుపు › 8
ప్రభుత్వం స్పందించాలి: టీఏటీయూ

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య
- పంట దిగుబడి రాక మీదపడిన 1.6 లక్షల రుణం
- పెట్టుబడి సాయం అందకపోవడం, ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో మనస్తాపం › 8
- పొలంలో పురుగుల మందు తాగి బలవన్మరణం
- 15 రోజుల క్రితం తనువు చాలించిన మరో రైతు

## దమ్ముంటే స్థానిక ఎన్నికలు పెట్టండి
**ఇన్‌చార్జీలతో గ్రామపాలన నడుపుడెందుకు?: కేటీఆర్**



స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో పెట్టొద్దన్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన. ఈ సర్కారుకు ధైర్యముంటే ఇన్‌చార్జీలతో గ్రామాల్లో పాలన నడిపించకుండా.. వెంటనే లోకల్‌బాడీ ఎన్నికలు జరపాలి.
- కేటీఆర్

- ప్రపంచ వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ పచ్చి అబద్ధాలు
- నేను దావోస్ వెళ్తే డబ్బులు దాచుకొనేందుకన్నారుగా!
- మరి రేవంత్ ఎందుకెళ్లారో ఉత్తమ్‌కుమార్ చెప్పాలి
- సీఎం విదేశీ పర్యటనపై ఉపముఖ్యమంత్రే విమర్శలు
- ప్రారంభమే కాని రైతుభరోసాతో డబ్బులిచ్చారా? › 5
- రెండు నెలల్లోనే సర్కారుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- సీఎం క్యాంప్‌ఆఫీస్ ఉండగా కొత్త భవనం ఎందుకు?
- సలహాదారులపై నాడు కోర్టుకు.. నేడు నియామకాలా?
- బీజేపీ-కాంగ్రెస్ పొత్తులో భాగమే అదానీ అగ్రిమెంట్లు
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో ఉండవు**
పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క › 5



## ఆరోగ్య బీమా ఉంటే ఏ దవాఖానలోనైనా క్యాష్‌లెస్ చికిత్స
- ప్రతి ప్రైవేట్ దవాఖానలోనూ వైద్యం పొందొచ్చు
- కేంద్రం మార్గదర్శకాలు.. తక్షణమే అమల్లోకి..
- ది జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ వెల్లడి

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జనవరి 25 (నమస్తే తెలంగాణ): ఇక వైద్య బీమా ఉంటే చాలు, ఏ దవాఖానలోనైనా డబ్బులు లేకుండా (నగదు రహిత) చికిత్స పొందొచ్చు. మీ దగ్గర ఏ కంపెనీ వైద్య బీమా ఉన్నా ఆపత్సమయాలతో పాటు, ఇతర వైద్య సేవలకు కూడా ఏ ప్రైవేటు దవాఖానలోనైనా నగదు రహిత వైద్యం పొందవచ్చు. ఈ నిర్ణయం గురువారం నుంచి అమల్లోకి వచ్చినట్టు ది జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ప్రకటించింది. గతంలో బీమా కంపెనీల జాబితాలో ఉన్న దవాఖానల్లోనే క్యాష్ లెస్ › 13వ పేజీలో

## కిడ్నీ రోగులకు స్వాపింగ్ వరం



- దాత కోసం ఏండ్లతరబడి ఎదురుచూపులకు ఇక తెర
- కుటుంబ సభ్యుల పరస్పర మార్పిడితో మార్గం సుగమం
- సేమ్ బ్లడ్ గ్రూప్ కాకపోయినా కిడ్నీ దానానికి అర్హులే
- అమెరికాలో ఇదే పద్ధతిలో ఏటా 30 శాతం శస్త్రచికిత్సలు
- న్యాయ చిక్కులుండవంటున్న ప్రముఖ నెఫ్రాలజిస్టులు
- స్వాప్ కేసుల కోసం త్వరలో ప్రత్యేక వెబ్‌సైట్ రూపకల్పన
- జీవన్‌దాన్ తరహాలో నిర్వహిస్తే మేలంటున్న వైద్యులు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 25 (నమస్తే తెలంగాణ): దేశంలో ఏటా సుమారు 2.20 లక్షల మంది రోగులకు కిడ్నీమార్పిడి శస్త్ర చికిత్స చేయాల్సిన అత్యవసర పరిస్థితి. ఇందులో 7-8వేల మందికి మాత్రమే కిడ్నీ మార్పిడి సాధ్యమవుతున్నది. మిగిలిన వారంతా వారం, పదిరోజులకోసారి డయాలసిస్‌తో దవాఖానల చుట్టూ తిరుగుతూ బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. దీంతో పాటు డయాలసిస్‌కు నెలకు సుమారు రూ.40-50వేలు వెచ్చించాల్సి › 8వ పేజీలో

**గర్భాశయ క్యాన్సర్‌కు టీకాతో చెక్**
హెచ్‌పీవీ వ్యాక్సిన్‌కు డబ్ల్యూహెచ్‌వో సిఫారసు › 13

## చెన్నైకి మన కార్నింగ్
**హైదరాబాద్‌కు గుడ్‌బై చెప్పిన రూ.1,003 కోట్ల ప్లాంట్**
- తమిళ సర్కారుతో ఎంవోయూ కుదుర్చుకొన్న ప్రతినిధులు
- చెన్నైకి పోతున్నదని 43 రోజుల కిందటే చెప్పిన ‘నమస్తే తెలంగాణ’
- అప్పుడు పట్టించుకోని కాంగ్రెస్ సర్కారు.. ఇప్పుడు ఆగమాగం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జనవరి 25 (నమస్తే తెలంగాణ): ‘చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న..’ చందంగా ఉన్నది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి. మెటీరియల్ సైన్సెస్‌లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న కార్నింగ్ కంపెనీ హైదరాబాద్‌ను విడిచిపెట్టి తమిళనాడుకు తరలిపోతున్నదని 43 రోజుల కిందటే ‘నమస్తే తెలంగాణ’ బ్యానర్ వార్తగా ప్రచురించింది. అప్పుడు మేల్కొనని రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వంతో సదరు కంపెనీ ఎంవోయూ కుదుర్చుకొన్న తర్వాత ఆగమాగం అవుతున్నది. కంపెనీని తిరిగి వెనక్కి రప్పించడానికి ఆపసోపాలు పడుతున్నది. దేశంలో తొలిసారిగా గొరిల్లా గ్లాస్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు అమెరికాకు చెందిన కార్నింగ్ కంపెనీ ప్రతినిధులు › 6వ పేజీలో




హైదరాబాద్ నుంచి చెన్నైకి కార్నింగ్ కంపెనీ తరలిపోతున్నదని 2023, డిసెంబర్ 13న ‘నమస్తే తెలంగాణ’ ప్రచురించిన కథనం



## ఇండియా కూటమి కకావికలం
- కాంగ్రెస్ తీరుతో పార్టీల బేజారు
- ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగుతామన్న తృణమూల్, ఆప్
- కేరళలోనూ కాంగ్రెస్‌కు హ్యాండిచ్చిన వామపక్షాలు › 7
- లోక్‌సభ ఎన్నికల్లో ఎవరికివారే!

### మళ్లీ బీజేపీ వైపు నితీశ్
- ఇండియా కూటమిని వీడే యోచనలో బీహార్ ముఖ్యమంత్రి
- ఆర్జేడీ పార్టీతో విభేదాలే కారణం
- కూటములు మార్చడం నితీశ్‌కుమార్‌కు ఇది ఐదోసారి! › 7

## జ్ఞానవాపి కింద హిందూ ఆలయం
- మసీదు కింద దేవాలయం ఆనవాళ్లు
- స్తంభాలు, బండరాళ్లు ఆ ఆలయానివే
- ఇప్పటికీ కనిపిస్తున్న కళాకృతులు, శాసనాలు
- తెలుగు, కన్నడ తదితర భాషల్లో శాసనాలు



**జ్ఞానవాపి కేసులో పురావస్తు శాఖ సంచలన నివేదిక**

లక్నో, జనవరి 25: ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జ్ఞానవాపి మసీదు కేసులో సంచలన అంశాలు బయటకు వచ్చాయి. పురాతన హిందూ దేవాలయం స్థానంలోనే జ్ఞానవాపి మసీదును నిర్మించారని భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తేల్చింది. మసీదు కింద దేవాలయపు ఆనవాళ్లు ఉన్నాయని పేర్కొంది. స్థల వివాదంపై కోర్టుకెక్కిన హిందువులు, ముస్లింలకు సర్వే వివరాలను అందించాలన్న కోర్టు ఆదేశం మేరకు ఏఎస్ఐ తన 839 పేజీల నివేదికను అందజేసింది. ఈ నివేదికలోని ముఖ్యాంశాలను హిందువుల తరపున కోర్టులో వాదిస్తున్న న్యాయవాది విష్ణు శంకర్ జైన్ గురువారం వెల్లడించారు. పురావస్తు శాఖ నివేదికను ఆయన మీడియా ముందు చదివి వినిపించారు. పురావస్తు శాఖ నివేదిక.. మసీదు ఆవరణలో › 13వ పేజీలో